ప్రజలతో మమేకమైనప్పుడే గుర్తింపు

- పెద్దపల్లి ఎమ్మెల్యే సీహెచ్ విజయరమణారావు

కమాన్‌పూర్ : ప్రజాప్రతినిధులను సన్మానిస్తున్న అధికారులు


కాల్వశ్రీరాంపూర్: మండల పరిషత్ సభ్యులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే

కాల్వశ్రీరాంపూర్, జూలై 3: పదవీ కాలం ముగిసినా ప్రజలతో మమేకమై వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తే , తిరిగి ప్రజాప్రతినిధిగా ఎన్నుకుంటారని పెద్దపల్లి ఎమ్మెల్యే సీహెచ్ విజయరమణారావు అన్నారు. మండల పరిషత్ పాలకవర్గ సభ్యుల పదవీ కాలం ముగింపు సందర్భంగా మండల పరిషత్ సమావేశ మందిరంలో బుధవారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. ఎంపీపీ నూనేటి సంపత్ ఆధ్వర్యంలో మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించారని పాలకవర్గ సభ్యులను అభినందించారు. అనంతరం ఎంపీపీ సంపత్ తో పాటు పాలకవర్గ సభ్యులకు జ్ఞాపికలు అందజేసి సత్కరించారు. అంతకు ముందు వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటి నీళ్లు పోశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ వంగళ తిరుపతి రెడ్డి, ఎంపీడీవో రామ్మోహనాచారి, తహసీల్దార్ జాహెద్‌పాషా, ఏపీవో మంజుల, వైస్ ఎంపీపీ శిరీష, విండో చైర్మన్ చదువు రాంచంద్రారెడ్డి, మాజీ ఎంపీపీ గోపగాని సారయ్యగౌడ్, మాజీ జడ్పీటీసీ లంక సదయ్య, అన్ని శాఖల అధికారులు, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

పెద్దపల్లిరూరల్, జూలై 3: ప్రజాప్రతినిధులు సకాలంలో సేవలు అందించినప్పుడే గుర్తింపు లభిస్తుందని ఎమ్మెల్యే సీహెచ్ విజయరమణారావు అన్నారు. పెద్దపల్లి ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రజాప్రతినిధుల ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రజాప్రతినిధులను సన్మానించి అభినందించారు. అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది ఎంపీపీ దంపతులు, ఎంపీటీసీలను సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీడీవో గుణ్ణాల శ్రీనివాస్ గౌడ్, ఎంపీవో సుదర్శన్ పాల్గొన్నారు.

పాలకవర్గానికి సన్మానం

మంథని, జూలై 3: ఐదేళ్ల పాటు ప్రజాప్రతినిధులుగా సేవలందించి విజయవంతంగా పదవీ కాలం ముగించుకున్న ఎంపీపీ కొండ శంకర్‌తో పాటు వైస్ ఎంపీపీ కొమ్మిడి స్వరూప్, ఎంపీటీసీలను స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో అధికారులు, రాజకీయ పార్టీల నాయకులు, కుల సంఘాల నాయకులు సన్మానించారు. ఐదేళ్లలో వారు అందించిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ఆయా పార్టీల నాయకులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాప్రతినిధులకు ఆత్మీయ సమ్మేళనం

కమాన్‌పూర్, జూలై 3: మండల ప్రాదేశిక సభ్యుల పదవీ కాలం ముగిసిన సందర్భంగా బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఎంపీపీ రాచకొండ లక్ష్మీ రవి దంపతులతోపాటు వైస్ ఎంపీపీ ఉప్పరి శ్రీనివాస్ యాదవ్, జూలపల్లి -1 ఎంపీటీసీ శెవ్వ శంకరయ్యను సన్మానించి వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి, జిల్లా సంక్షేమ అధికారి రవూఫ్ ఖాన్, ఇన్‌చార్జి ఎంపీడీవో శేషయ్య, సీనియర్ అసిస్టెంట్ వంశీ, ఏపీవో లావణ్య, కార్యదర్శులు, కారోబార్‌లు, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.

అభివృద్ధే ధ్యేయంగా పని చేశా

రామగిరి, జూలై 3: ఐదేళ్ల పదవీ కాలంలో అభివృద్ధి ధ్యేయంగా పని చేశానని ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్ అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఎంపీపీ, ఎంపీటీసీల పదవీ కాలం ముగియడంతో వారికి ఆత్మీయ సన్మానం చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ మ్యాదరవేన శారద, పీఏసీఎస్ చైర్మన్ ఇనగంటి భాస్కరరావు, వైస్ ఎంపీపీ కాపురబోయిన శ్రీదేవి, ఎంపీడీవో శైలజ, తహసీల్దార్ రాంచందర్, ఎంపీటీసీలు మారగోని కరుణ, మేడగోని ఉమ, మల్లెపల్లి సుకన్య, ధర్మల సంపత్, కామ శ్రీనివాస్, కో-ఆప్షన్ ఇబ్రహీం పాల్గొన్నారు.

సబ్సిడీ రుణాలు ఇవ్వని బ్యాంకులకు తాళం

- జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డెపల్లి రాంచందర్

పెద్దపల్లి : మాట్లాడుతున్న జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డెపల్లి రాంచందర్

పెద్దపల్లి, జూలై3: ఎస్సీ, ఎస్టీల సంక్షేమానికి సబ్సిడీ రుణాలు సకాలంలో ఇవ్వని బ్యాంకులకు జాతీయ ఎస్సీ కమిషన్ తాళం వేస్తుందని ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డెపల్లి రాంచందర్ హెచ్చరించారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో బుధవారం ఆయన మాట్లాడారు. జిల్లాలో సంక్షేమ పథకాలు సక్రమంగా అమలు చేయడంలో సంబంధిత అధికారులు, బ్యాంకర్లు నిర్లక్ష్యం చేస్తున్నట్లు తెలిసిందన్నారు. ఇది మంచి పద్ధతి కాదని, సకాలంలో సబ్సిడీ ఇవ్వాలని బ్యాంకర్లకు సూచించారు. నిరుద్యోగ ఎస్సీ, ఎస్టీలు పరిశ్రమలు పెట్టుకునేందుకు ఎలాంటి పూచీకత్తు లేకుండా ప్రభుత్వం లీడ్ బ్యాంక్ ద్వారా రూ. 2 కోట్ల వరకు రుణాలు ఇస్తుందని వెల్లడించారు. నిమ్న వర్గాల ప్రజలకు అండగా ఎస్సీ కమిషన్ ఉంటుందన్నారు.

కలెక్టరేట్‌లో సమీక్ష

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల పరిహారాన్ని నిబంధనల ప్రకారం సకాలంలో చెల్లించాలని జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డెపల్లి రాంచందర్ జిల్లా అధికారులకు సూచించారు. సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే అరుణ శ్రీ , డీసీపీ ఎం చేతన, జాతీయ ఎస్సీ కమిషన్ సంచాలకులు సునీల్ బాబు, రిసెర్చ్ అధికారి డీ వరప్రసాద్‌తో కలిసి ఆయన జిల్లా అధికారులతో సమీక్షించారు. జిల్లాలో వివిధ శాఖల ద్వారా అమలు చేస్తున్న ప్రభుత్వ కార్యక్రమాల వివరాలను, విద్య, వైద్యం సంక్షేమ రంగంలో ఎస్సీ వర్గాల ప్రజలకు అందిస్తున్న సదుపాయాలను అదనపు కలెక్టర్ వివరించారు. సమావేశంలో పెద్దపల్లి, మంథని ఆర్డీవోలు రెవెన్యూ బీ గంగయ్య, హనుమా నాయక్, పెద్దపల్లి, గోదావరిఖని ఏసీపీలు , జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

దళితుల సమస్యలు పరిష్కరించాలి

పెద్దపల్లి టౌన్, జూలై 3: జిల్లాలోని దళితుల సమస్యలు పరిష్కరించాలని మహానీయుల ఆశయ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు బొంకూరి కైలాసం జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రాంచదర్‌ను కోరారు. బుధవారం జిల్లా కేంద్రానికి వచ్చిన ఆయనకు ఘన స్వాగతం పలికారు. అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అక్కడి నుంచి రాల్యీగా ఆర్ అండ్ బీ అతిథి గృహానికి చేరుకున్నారు. జిల్లా అదనపు కలెక్టర్ అరుణశ్రీ, డీఎస్‌డీవో నాగైలేశ్వర్, ఆర్డీవో గంగయ్య, ఏసీపీ కృష్ణ స్వాగతం పలికి పూల మొక్కలు, పుష్పగుచ్ఛాలు అందించారు. దళిత , కుల , ఉద్యోగ సంఘాల నాయకులు ఆయనను సత్కరించారు. పలు సమస్యలతో కూడిన వినతి పత్రాలు అందించారు. ఇక్కడ మాస్ నాయకులు బొంకూరి కైలాసం, ఆనందం, సిరిసిల్ల శంకర్, మల్లేశ్, కరుణాకర్, సదానందం, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఎడ్యుకేషన్ టూర్‌కు మున్సిపల్ పాలకవర్గం

మంథని, జూలై 3: ఖమ్మం కార్పొరేషన్ ఎడ్యుకేషన్ టూర్‌కు మంథని మున్సిపల్ చైర్‌పర్సన్ పెండ్రి రమా సురేశ్ రెడ్డి, కమిషనర్ గుట్టల మలికార్జునస్వామి, పాలకవర్గ సభ్యులు, కార్యాలయ సిబ్బంది బుధవారం వెళ్లారు. గత నెల 19న మున్సిపల్ కార్యాలయంలో పట్టణ దిశా నిర్దేశం కార్యక్రమంలో మంత్రి శ్రీధర్‌బాబు సూచనల మేరకు మున్సిపల్ పాలకవర్గం, అధికారులు, సిబ్బంది ఈ ఎడ్యుకేషన్ టూర్‌కు వెళ్లారు. ఖమ్మంలోని ఇంటిగ్రేడ్ వెజ్, నాన్‌వెజ్ మార్కెట్, లక్కారం ట్యాంక్‌బాండ్, గొల్లపాడు ఛానల్ స్ట్రోం వాటర్ డ్రైన్స్(ఎస్‌డబ్ల్యూడీ)నెట్వర్క్, డంపింగ్ యార్డ్, వైకుంఠధామం, స్ట్రీట్ వెండర్ మార్కెట్‌ను సందర్శించారు. ఖమ్మం మేయర్, కమిషనర్‌ను మర్యాద పూర్వకంగా కలిసి అభివృద్ధి పనులపై చర్చించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, మున్సిపల్ వార్డు, సెక్షన్ అధికారులు పాల్గొన్నారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
భారత ప్రభుత్వ రంగ సంస్థ
గోదావరిఖని శాఖ
విద్యానగర్, న్యూఅశోక థియేటర్ సమీపాన, గోదావరిఖని, పెద్దపల్లి జిల్లా - 505209

స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)
{సెక్యూరిటీ ఇంటరెస్ట్(ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8(1)}

దిగువ సంతకందారు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, గోదావరిఖని శాఖ** యొక్క అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (యాక్ట్ 54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడు చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి అరవై రోజుల్లోగా నోటీసులో తెలిపిన మొత్తం **రూ. 42,40,972.66 (నలభై రెండు లక్షల నలభై వేల తొమ్మిది వందల డెబై రెండు రూపాయల అరవై ఆరు పైసలు మాత్రమే)**లను తిరిగి చెల్లించవలసిందిగా **రుణగ్రహీత: 1) M/s హర్ష బులియన్ & జ్యువెలర్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న వారు మేనేజింగ్ పార్టనర్ శ్రీ గుగ్గిళ్ల రవీంద్రచారి తండ్రి గుగ్గిళ్ల సత్యనారాయణ మరియు పార్టనర్ శ్రీమతి గుగ్గిళ్ల ఉమాదేవి భర్త శ్రీ గుగ్గిళ్ల రావీంద్రచారి, 2) గ్యారంటార్: శ్రీ గుండ లక్ష్మీ కాంతం**లను కోరుతూ 31.01.2024 తేదీగల డిమాండ్ నోటీసు జారీచేశారు.

రుణగ్రహీత సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం కావడంచేత సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8తో చదువబడు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అధికారాల్ని వినియోగించి దిగువ వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు **03 జూలై, 2024న** స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

సదరు ఆస్తితో ఏ విధమైన లావాదేవి జరుపరాదని మరియు సదరు ఆస్తితో జరుపు ఏవేని లావాదేవీలు 31.01.2024 నాటికి **రూ. 42,40,972.66 (నలభై రెండు లక్షల నలభై వేల తొమ్మిది వందల డెబై రెండు రూపాయల అరవై ఆరు పైసలు మాత్రమే)** మరియు దానిపై వడ్డీ కలిపి సదరు మొత్తం కొరకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చార్జ్‌కి లోబడి వుంటాయని ప్రత్యేకించి రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలంగా హెచ్చరించడమైనది.

సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు అందుబాటులో గల సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్(8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలకు తెలియజేయడమైనది.

స్థిరాస్తి వివరణ

తనఖాపెట్టబడిన స్థిరాస్తి దిగువనీయబడినది: శ్రీ గుగ్గిళ్ల రవీంద్రచారి పేరున గల, రిజిస్ట్రేషన్ జిల్లా కరీంనగర్ మరియు సబ్ జిల్లా పెద్దపల్లి పరిధిలో, పెద్దపల్లి జిల్లా, రామగుండం మండలం, రామగుండం మున్సిపాలిటీ (కోడ్ నం. 2007011)లో జనగామ గ్రామంలోని లక్ష్మీనగర్ గోదావరిఖని లోకాలిటీ వద్ద గల G.F. & F.F. లో 868.50 చ.అ. RCC ప్లింత్ ఏరియా కలిపి 36.45 చ.మీటర్లకు సమానమైన 43.60 చ.గజాలు విస్తీర్ణం, ఇం.నం. 19-8-212 కలిగిన RCC రూఫ్. **సరిహద్దులు: తూర్పు:** సర్వార్ మరియు విష్ణు ఇల్లు, **పడమర:** లక్ష్మీనగర్ రోడ్, **ఉత్తరం:** జి. సంపత్ కుమార్‌కు కేటాయించబడిన షాపు మరియు పి. శ్రీనివాస్ మరియు రాజ్యలక్ష్మి ఇల్లు, **దక్షిణం:** యస్. తిరుపతయ్య ఇల్లు.

తేది: 03.07.2024
ప్రదేశం: గోదావరిఖని

సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి,
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

యైటింక్లయిన్ కాలనీ : దిష్టిబొమ్మను దహనం చేస్తున్న టీబీజీకేఎస్ నాయకులు

బొగ్గు గనుల వేలం నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి

- టీబీజీకేఎస్ ఆర్జీ-2 డివిజన్ ఉపాధ్యక్షుడు అయిలి శ్రీనివాస్

రామగిరి : దిష్టిబొమ్మ దహనం చేస్తున్న టీబీజీకేఎస్ నాయకులు

యైటింక్లయిన్‌కాలనీ, జూలై 3 : బొగ్గు గనుల వేలాన్ని వెనక్కి తీసుకోవాలని టీబీజీకేఎస్ ఆర్జీ-2 డివిజన్ ఉపాధ్యక్షుడు అయిలి శ్రీనివాస్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. టీబీజీకేఎస్ యూనియన్ కార్యాలయం ఎదుట బుధవారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దిష్టిబొమ్మను దహనం చేసి మాట్లాడారు. రాష్ట్రానికి వెలుగులనిచ్చే సింగరేణిని నిర్వీర్యం చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుట్ర పన్నుతున్నాయని ఆరోపించారు. కార్యక్రమంలో నాయకులు బేతి చంద్రయ్య, మామిడి తిరుపతి, ముస్కుల అనిల్ రెడ్డి, సురేందర్, రవితేజ, లింగారెడ్డి, రాజమౌళి, దాసరి శ్రీను, బొడ్డు రమేశ్, సదయ్య, ప్రభాకర్ రెడ్డి, వెంకటేశ్వర్లు, వెంకటేశ్, ఎం. శ్రీనివాస్ పాల్గొన్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దిష్టిబొమ్మ దహనం

రామగిరి, జూలై 3: సింగరేణి ఏరియా బొగ్గు బ్లాకును వేలంలో చేర్చడాన్ని నిరసిస్తూ టీబీజీకేఎస్ ఉపాధ్యక్షుడు నాగెల్లి సాంబయ్య ఆధ్వర్యంలో సెంటినరీకాలనీలోని తెలంగాణ చౌరస్తాలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దిష్టిబొమ్మ దహనం చేశారు. 135 యేళ్ల సుధీర్ఘ అనుభవం ఉన్న సింగరేణి సంస్థను కాదని ప్రైవేట్ కంపెనీకి కట్టబెట్టడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. వేలం ప్రక్రియలో ఉన్న శ్రావణపల్లి ఓసీపీతోపాటు కళ్యాణ్ ఖని 6 బొగ్గు బ్లాకులను సింగరేణి సంస్థకే కేటాయించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు పింగిలి సంపత్‌రెడ్డి, కేశవరావు, దాసరి మల్లేశ్, ఉప్పు వెంకటేశ్వర్లు, అల్లం తిరుపతి, బొడ్డు వినయ్, శివ శంకర్, గణేశ్, గండి శ్రీనివాస్, సంతోష్, చంద్రశేఖర్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఓదెల: ఓదెలలో ప్రజలతో మాట్లాడుతున్న ఎస్ఐ అశోక్‌రెడ్డి

భవిష్యత్‌ను కాపాడుకోవాలి

జూలపల్లి, జూలై 3 : విద్యార్థులు బాల్య దశ నుంచి దురలవాట్లకు దూరంగా ఉండాలని, ఉజ్వల భవిష్యత్‌ను కాపాడుకోవాలని ఎస్ఐ శ్రీధర్ సూచించారు. తేలుకుంటలోని కస్తూర్బాగాంధీ విద్యాలయంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బుధవారం పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఇష్టపడి, కష్టపడి చదివి తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆశలు నెరవేర్చాలని పేర్కొన్నారు. చదువుతో పాటు ఆటలపై దృష్టి సారించి ఉన్నతంగా ఎదగాలని తెలిపారు. సైబర్ మోసాలు, డయల్ 100, షీ టీమ్, హ్యాక్ ఐ సేవలను వినియోగించుకోవాలన్నారు. ఇక్కడ ప్రత్యేకాధికారి వరుణ్‌జ్యోతి, ఏఎస్ఐ శ్రీనివాస్‌రావు, కానిస్టేబుళ్లు సతీశ్, మనోహర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

లైంగికవేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు

కాల్వశ్రీరాంపూర్, జూలై 3: బాలికలపై లైంగిక వేధింపులకు పాల్పడితే పోక్సో యాక్ట్ ప్రకారం శిక్ష తప్పదని, ఈ చట్టం ప్రకారం జీవిత కాల శిక్షతో పాటు ఉరి శిక్ష కూడా పడుతుందని ఎస్ఐ ఓంకార్‌యాదవ్ అన్నారు. మండల కేంద్రంలోని కేజీబీవీలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. లైంగిక వేధింపులపై వివరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ పిల్లలను నేరస్తుల నుంచి కాపాడుకోవాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. ఎవరైనా తమ పిల్లల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. గ్రామాల్లో గంజాయి సేవించిన వారి వివరాలు, మద్యం తాగి రోడ్లపైకి వచ్చి ప్రజలకు ఇబ్బందులు కలుగజేసే ఆకతాయిల గురించి సమాచారం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

బాలికలపై వేధింపులకు పాల్పడితే కేసు

ఓదెల, జూలై 3: బాలికలను లైంగికంగా వేధిస్తే కేసులు తప్పవని పొత్కపల్లి ఎస్ఐ అశోక్‌రెడ్డి పేర్కొన్నారు. ఓదెల మండల కేంద్రంలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించారు. మైనర్లను వేధింపులకు గురి చేస్తే పోక్సో చట్ట పరంగా జీవిత కాలం లేదా ఉరి శిక్ష పడుతుందని తెలిపారు. గంజాయి నియంత్రణకు కఠినంగా వ్యవహరిస్తున్నట్లు వివరించారు. ఇక్కడ పొత్కపల్లి పోలీస్ సిబ్బంది, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు వీడ్కోలు

ధర్మారం,జూలై3: పత్తిపాక ప్రాథమిక పాఠశాలలో బుధవారం ఉపాధ్యాయుల ఆత్మీయ వీడ్కోలు, స్వాగత కార్యక్రమం ఏర్పాటు చేశారు. పత్తిపాక పాఠశాల ఉపాధ్యాయుడు అజ్మీరా స్వామినాయక్ ప్రమోషన్‌పై పెర్కపల్లి పాఠశాలకు హెచ్ఎంగా బదిలీ అయారు. కటికెనపల్లి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు నూతిన బాలయ్య ప్రమోషన్‌పై పత్తిపాక పీఎస్ హెచ్ఎంగా బదిలీ అయ్యారు. చామనపల్లి యూపీఎస్ నుంచి జీ శ్రీలత పత్తిపాకు బదిలీ అయ్యారు. వీరికి పత్తిపాక కాంప్లెక్స్ హెచ్ఎం ఖండేరావు పరీక్షిత్ నరేందర్ రావు, ఉపాధ్యాయుల వారిని ఘనంగా సన్మానించారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్ పర్సన్ ఏలేటి పద్మ, సీఆర్పీ ప్రేమ్ సాగర్, ఉపాధ్యాయులు అనుమల శారద, సిరిపురం సునీల్, విద్యార్థులు పాల్గొన్నారు.

బంద్‌ను విజయవంతం చేయాలి

ఫర్టిలైజర్‌సిటీ, జూలై 3: నీట్ పరీక్షలో నష్టపోయిన విద్యార్థులను ఆదుకొని, ఎన్‌టీఏ సంస్థ ద్వారా జరిగిన అవకతవకలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని కోరుతూ గురువారం దేశవ్యాప్తంగా నిర్వహించనున్న విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయాలని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలకు విద్యార్థి, యువజన సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక భాస్కర్‌రావు భవన్‌లో వారు మాట్లాడారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పోటీ పరీక్షల్లో అవకతవకలు జరుగుతూనే ఉన్నాయని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ అసమర్థత, ఎన్‌టీఏ నిర్లక్ష్యంతో లక్షల మంది విద్యార్థుల భవిష్యత్ ప్రశ్నార్థంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక్కడ యువజన, విద్యార్థి సంఘాల నాయకులు రేణుకుంట్ల ప్రీతం, బైరిమల్ల దుర్గాప్రసాద్, మార్కపురి సూర్య, కొంటు సాగర్, మొలుగూరి సోను, సునీల్, సంగె రాహుల్, గడ్డం భరత్, శ్రావణ్, చంద్రగిరి కృష్ణకుమార్, మొగిలిచర్ల సురేశ్, ఆట్ల శివకుమార్, సూర్య ఉన్నారు.

నేటి బంద్‌కు సంపూర్ణ మద్దతు

కోల్‌సిటీ, జూలై 3:విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ విద్యార్థి, యువజన సంఘాలు తలపెట్టిన బంద్‌కు సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు సీపీఐఎంఎల్ మాస్‌లైన్ ప్రజాపంథా ఉమ్మడి జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్ ప్రకటించారు. కార్యక్రమంలో సహాయ కార్యదర్శి గుజ్జుల సత్యనారాయణ రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు తోకల రమేశ్, గుమ్మడి వెంకన్న, ఆడెపు శంకర్, గూడురు వైకుంఠం, రాములు, చంద్రయ్య, తేజేశ్వర్, పెండ్యాల రమేశ్, కోడిపుంజుల లక్ష్మి పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి రూ. 7లక్షల పరిహారం

జ్యోతినగర్(రామగుండం), జూలై 3: రామగుండం రైల్వే డిపో సీఎండబ్ల్యూ విభాగంలోని కాంట్రాక్ట్ కార్మికుడు బంపర్ల ప్రసాద్ సోమవారం విధుల్లో మృతిచెందగా, బాధిత కుటుంబానికి రూ. 7 లక్షల పరిహారం చెల్లింపునకు ఒప్పందం కుదిరింది. సీఐటీయూ అనుబంధ తెలంగాణ రైల్వే కాంట్రాక్ట్ అండ్ ఆల్ హమాలీ వర్కర్స్ యూనియన్ ప్రతినిధులు, శ్రీ ధనలక్ష్మీ ఇంజినీరింగ్ ఎంటర్‌ప్రైజెస్ యాజమాని జీ రవి, రైల్వే యాజమాన్యంతో జరిగిన చర్చల్లో బాధిత కుటుంబానికి రూ. 7లక్షల పరిహారంతో పాటు అంత్యక్రియలకు రూ. 50వేలు, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వడానికి అంగీకారం కుదిరింది. ఇక్కడ సౌత్ సెంట్రల్ రైల్వే సీనియర్ డివిజనల్ మెకానికల్ ఇంజినీర్ శ్రీనివాస్, రామగుండం డిపో ఏడీఎంఈ బీ మల్లికార్జున్‌రావు, సీనియర్ సెక్షన్ ఇంజినీర్ ఆర్ పాపారావు, యూనియన్ ప్రతినిధులు ఎం రామాచారి, ఎన్ బిక్షపతి, లక్ష్మారెడ్డి, మాచర్ల అశోక్, బొంకూరి మహేశ్, యాసీన్ తిరుపతి, ఇసంపల్లి అంజు ఉన్నారు.

బ్యాంకుల వద్ద పోలీసుల తనిఖీలు

ఫర్టిలైజర్‌సిటీ, జూలై 3: గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్టేషన్ పరిధిలోని పలు బ్యాంకుల వద్ద వన్‌టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు బుధవారం తనిఖీలు చేశారు. బ్యాంకుల వద్ద అమాయకుల నుంచి డబ్బులు చోరీకి పాల్పడకుండా ముందుస్తు చర్యల్లో భాగంగా తనిఖీలు చేపట్టారు. బ్యాంకుల భద్రత ఏర్పాట్లు, సీసీ కెమెరాల పనితీరును పరిశీలించారు. ఇక్కడ వన్‌టౌన్ పోలీసు సిబ్బంది ఉన్నారు.

సింగరేణి ప్రైవేటీకరణతో నష్టం

గోదావరిఖని, జూలై 3: సింగరేణి ప్రైవేటీకరణతో నష్టం ఒక్క సింగరేణికే పరిమితం కాదని, తెలంగాణ సమాజానికి నష్టదాకమని ప్రొఫెసర్ హరగోపాల్ అన్నారు. హైదారబాద్‌లోని సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో బుధవారం విప్లవ కార్మిక సంఘాల ఐక్యవేదిక నిర్వహించిన రౌండ్‌టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. సింగరేణి పరిరక్షణ కోసం చిత్తశుద్ధితో నడుచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. బొగ్గు బ్లాక్‌ల వేలం నుంచి సింగరేణిని తొలగించాలని డిమాండ్ చేశారు. సమావేశాకి హెచ్ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రియాజ్ అహ్మద్ అధ్యక్షత వహించగా ప్రొఫెసర్ కోదండరాం, మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్, ఐఎఫ్‌టీయూ జాతీయ ప్రధానకార్యదర్శి టీ శ్రీనివాస్, వివిధ సంఘాల నాయకులు విమలక్క, అనురాధ, ఐ కృష్ణ, జక్కుల నారాయణ, జే సీతారామయ్య, కామెర గట్టయ్య, పెద్దపల్లి సత్యనారాయణ, పోచమల్లు, చాంద్‌పాషా, ఎం రాయమల్లు, ఈ నరేశ్, శ్రీనివాస్, కుమారస్వామి, ఎస్ మల్లేశ్, సారయ్య, ఏడుకొండలు, నీరటి రాజన్న, దావు రమేశ్, ఎం కొమురయ్య ఉన్నారు.

5న కలెక్టరేట్ల ముట్టడి

గోదావరిఖని, జూలై3: రాష్ట్రంలోని బొగ్గు గనుల వేలాన్ని నిరసిస్తూ ఈ నెల 5న కలెక్టర్ కార్యాలయాలను ముట్టడించనున్నట్లు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య తెలిపారు. బుధవారం స్థానిక భాస్కర్‌రావు భవన్‌లో నిర్వహించిన ఏఐటీయూసీ ఆర్జీ-1 బ్రాంచీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. ఈనెల 12 వరకు చేపట్టనున్న ఆందోళన కార్య క్రమాలకు సింగరేణి కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని కోరారు. ఏఐటీయూసీ ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, బ్రాంచి సహాయ కార్యదర్శి రంగు శ్రీనివాస్, ఆర్జీ-1 బ్రాంచీ ఉపాధ్య క్షుడు మాదన మహేశ్ ఉన్న